# ఆలయమేలా?

రచన : శ్రీ జి. ఎస్. కె. సాయిబాబా. (విశ్వశ్రీ)

ఆలయమేలా?..............

అర్చనలేలా?...........

ఆరాధన లేలా?..............

పతిపద సన్నిధి మించినది వేరే కలదా?

అదే సతి పెన్నిధి కాదా?.........

అనే 'సతీ అనసూయ'లోని సుశీలగొంతు రేడియోలో కమ్మగా వినిపిస్తుంది. భోజనం చేస్తున్న జగన్ భార్యవంక చూస్తూ, 'ఆలకించావా?' అన్నాడు సన్నగా నవ్వుతూ.

'ఏమిటది?' అంది రత్న.

'పాట!' మజ్జిగ పోసుకుంటూ.

'ఏం పాట!' మూతి మూడు వంకరలు త్రిప్పుతూ అంది.

'అదే మీ భక్తురాలి పాట!' సతి అనసూయ సినిమాలో వర్మద పాడిన పాట. నగ్నసత్యాలు, ఇటువంటి వీ కాలంలో ఎవరిక్కావాలి లే?........

'అంటే?'........

సినిమా చూస్తున్నామంటే, ఎందుకు?........దేని కోసం? ...కేవలం వినోదంకోసంకాదు, మంచి నేర్చుకోవటానికి ప్రక్కవారికి నేర్పటానికి. కేవలం నేటిప్రజ చెడునే త్వరగాస్వీకరిస్తుంది. మంచి ఆక్కర్లేదు. కంచంలో మజ్జిగ త్రాగుతూ అన్నాడు జగన్.

'అలాఅంటే నే నొప్పుకోను. ఎవరో నేర్చుకోకపోతే అంతా లేనట్టేనా......'కంచంలోకి ఎంగిలెత్తుతూ అడిగింది.

'ఎంతవరకో, ఎక్కడో ఎందుకు? ఉదాహరణకి నువ్వెంత నేర్చుకున్నావో చెప్పు?' నిలదీసాడు భార్యను.

'అంటే? మీరంటే గౌరవంలేదనా? శ్రద్ధలేదనా? ఏంచేసాను?'

'అన్నీ వున్నాయి! అయిదో తనమే లేదంటారు' వెనకటికి చూడు!...ఎలాగయింది నా బ్రతుకు ....

ఆ మాటలు ఆలకించి కోపం పొందింది రత్న. ప్రక్కకి ముక్కు చీదేస్తూ, జారిపోతున్న కళ్ళద్దాలు వెనక్కితోస్తూ కంచం కడగటానికి లేచింది. భార్య వాలకం కనిపెట్టి కోపంవచ్చిందని గుప్ చిప్ గా వూరుకున్నాడు జగన్.

టేబుల్ పైవున్న సిగరెట్ పెట్టె అందుకుని ఒకటి తీసి పెదాలమధ్య సుతారంగా వుంచాడు. లైటర్తో వెలిగించి ఒక దమ్ములాగి 'గుప్'న పొగ బైటకివదిలాడు. ఎంతో రిలీఫ్ గా వున్నట్లుంది. టేబిలుఫాన్ ఆన్ చేసి మంచంపై కూర్చున్నాడు.

పని ముగించుకొచ్చి గదిలో ప్రవేశించిన రత్న సిగరెట్ పొగచూసి చీదరించుకుంటూ ఛీ ఛీ! పాడుపొగ పాడు పొగని......ముక్కుకి పైట చెంగు అడ్డు పెట్టుకుంది.

'పొగ త్రాగనివాడు దున్నపోతై పుట్టు అన్నారు!' పెద్దలు అన్నాడు జగన్.

తాగినవాడు మండకోడై పుట్టును అన్నారు 'పిన్నలు' కానీ అది వదేయండి! అంది ఆమె.

బంగారం లాంటి సిగరెట్ వదేయాలే అని నొచ్చుకుంటూ సగం కాలినదాన్ని దూరంగా పారేశాడు, సిగరెట్ అన్నా, దాని పొగన్నా భార్యకి పడదని తెల్సి ఏం చేయగలడు.

రత్న చలా దూరాలోని అగరొత్తులు తీసి వెలిగించి సత్యసాయిబాబా పటంచుట్టూ త్రిప్పి స్టేండ్ కి గుచ్చింది.

'అదేమిటి?' అర్థంగాక అడిగాడు. జగన్ భార్యను ఆశ్చర్యంగా చూస్తూ.

'ఏముందీ?' ఈ పొగ బైటికిపోవాలంటే ఆ పొగ, లోపలికి రాక తప్పదు, అంది నవ్వుతూ.

'ఫరవాలేదే! నీకూ బుర్ర వుంది. అంటూ పుణ్యం అటు వస్తుంది, ఇటు ఈ పాడు వాసనా పోతుందని వెలిగించావు భలే!...

---

ఒక అధికారి అంటే ప్రజల హృదయాల్లో గౌరవస్థానం ఏర్పరచుకోవాలి. ఆ తర్వాత గౌరవాన్ని పొందాలి. కాని, తను అధికారి నని భయంతో గౌరవాన్ని పొందలేడు. పొందినా అధికారి అనే భయంతో పైకి గౌరవమిస్తారు. లోన ఆ అధికారి వినాశనమే కోరుతారు.

అధికారి గౌరవాన్ని ఎలా పొందాలి? ప్రజల హృదయంలో 'మంచి' అనే పేరుతో గౌరవస్థానం ఏర్పరచుకొని, గౌరవాన్ని పొందాలి.

అదే నిజమైన గౌరవం.

—వి. భాస్కర్.

'ఏమిటి విశేషాలు? అడిగింది భర్తను ఆహ్వానిస్తూ

'ఏముంది! రత్న అనే ఆమె వుంది. ఆమెకి దైవమన్నా దైవ కార్యాలన్నా యిష్టం. ఆ కార్యక్రమాల్లో లీనమయి, యింటినీ భర్తని పట్టించుకోదు. ఏ తెల్లవారు ఝామునో లేస్తుంది. గుడికి బయలుదేరి భక్తి కార్యక్రమాలు పూర్తిచేసుకుని రాత్రి పదింటికి వస్తుంది. ఇదీ విశేషం!

'చాల్లెండి! సమయందొరికితే చాలు ఆడపడుచులా దెప్పులు మొదలు పెడతారు. నేనీ దైవకార్యాలు నెరవేరుస్తున్నానంటే కనబడే ఈ దైవం కనబడని ఆ దేవుడి చలువవల్లే కదా?

'అబ్బో! ఏంటీరోజు కాకా పట్టేస్తున్నావు ఏదో వుంది విశేషం!'

'అబ్బే అదేంలేదు! మీకిష్టమయితే నేకదా ఈభక్తి, పూజ, భజనలూను. మీరు కష్టపడితే నాకెందుకివి చెప్పండి!......లాలనగా అంది. చూడు రత్నా నేనొకటి చెప్తాను, శ్రద్ధగా ఆలకించు. దేవుడన్నా, దైవకార్యమన్నా, భజనన్నా, ఎవరికిష్టముండదు చెప్పు. ప్రతివారికీ వుంటుంది. కానీ ఖాళీ లేక, అవకాశం చిక్కక వదరదు.

నీది భక్తి అనిపించుకోదు. పిచ్చిభక్తి అంటారు తెల్సా. యిల్లు, యింటి యజమానిని విడచి గుడికెళ్ళినా, యాత్రకెళ్ళినా, పూజలు పునస్కారాలుచేసినా పుణ్యం దక్కదు. మానవ సేవే మాధవసేవన్నారు. భర్త సేవ చేసి సంతృప్తిపరచి అప్పుడు మిగతా విషయాలు. సంసారాన్ని చక్కబెట్టుకుంటూ, లోటురాకుండా చూసుకుంటూ ఖాళీ సమయాల్లో ఆ పరాత్పరుని సేవ, భజనలు చేస్తే సంతోషిస్తాడు.

నేను ఉదయాన్నే పోతాను. మధ్యాహ్నం రెండు గంటలకు ఈసురోమని వస్తాను. కాలేకడుపుతో ఈసురోమని వచ్చేసరికి యింటికి తాళం వెక్కిరిస్తుంది. తాళం తీసి వడ్డించుకు తినాలంటే ఎలావుంటుంది. అసలే తెలియిపోయివుంటానేమో? భోజనంకూడా చేయ బుద్ధేయదు.

వండిన యిల్లాలు దగ్గరుండి వడ్డించి, విసనకర్రతో విసురుతూ కొసరి కొసరి తినిపిస్తుంటే అంతకంటె కావల్సిదేముంది? సంతృప్తికి లోటేముంది?

యిల్లు వదిలి గుడికెళ్తే, పుణ్యంరాకపోక, యింటిలో జీవిని బాధపెట్టినందుకు, పాపం వస్తుంది. పతిపాదసేవను మించినది మరొకటిలేదు.

దైవం ఎక్కడలేడు? అంతటా వున్నాడు. 'ఎందెందు వెదకి చూచిన అందందే కలడు చక్రి' అనలే ప్రహ్లాదుడు. ఎన్నో పుస్తకాలు, రామాయణం, భారతం, భగవద్గీత చదువుతావు. చదివి ప్రయోజనంఏమిటి? సారంగ్రహించి ఆచరించలేనప్పుడు చదవట మెందుకు, డబ్బు తగలేసి కొనిపించడ మెందుకు?

రాత్రనక పగలనక చదివి కళ్ళకి సైటు తెచ్చుకున్నావు ఆరవై రూపాయలు కళ్ళజోడు కొనిపించావ్.

యాత్రలు, గుళ్ళూ,గోపురాలు ఎందుకు పెట్టాడు దైవం. దైవాన్ని కొలవాలంటే మన ఆత్మలో నేవున్నాడు. మనసారా ఒక్కసారి ధ్యానించుకుంటేచాలు. దైవం భక్తవత్సలుడన్నారు. మనకిచ్చిన కళ్ళు సుందర దృశ్యాలు చూస్తాయని, తను సృష్టించినజీవికి కష్టం, సుఖం, మంచి చెడ్డా తెలుస్తాయని భగవంతుడు వీటిని నిర్మించి మానవులను పురికొల్పుతాడు తెల్సిందా?

నిర్ఘాంతపోయి చూస్తుండిపోయింది రత్న. మరుక్షణం భోరుమని ఏడవసాగింది.

'అరె! ఏమిటిది? దేనికిలా ఏడుస్తున్నావ్' వూరడించసాగాడు.

'నన్ను ఇంతే అర్థంచేసుకున్నారు. నాది పిచ్చి భక్తి అనండి పిచ్చిదాన్నని అనండి. ఒప్పుకుంటాను. నా బాధ మీకెలా చెప్పను. నేను ఏనాడో చేసుకున్న పాపం ఈ జన్మలో నన్ను తినేస్తుంది. మనకి వివాహం జరిగి పదిహేను సంవత్సరాలయింది యిప్పటి కొకనలుసైనా కలగలేదు. లోకం దృష్టిలో గొడ్రాలిని. అంతా పిల్లలతో కలకలగా తిరుగుతుంటే నా మనసెలా వుంటుంది? నా బాధ ఎవరితో చెప్పను. నేను తాపత్రయపడేది భగవంతుని కోరేదీ ఒక్కటే. భగవాన్ ఏడేడు జన్మలకూ మీలాంటి భర్తనే ప్రసాదించమని, పిల్లల్ని కలిగించి నా సంసారాన్ని కాపాడమని. అంతేనండీ! అంతే!' వెక్కి వెక్కి పడసాగింది.

అంతర్యం అర్థమయి స్థాణువులా వుండిపోయాడు జగన్. తేరుకుంటూ పిచ్చిదానా? విధిలిఖితం ఎవరు తప్పించగలరు? మనకి సంతాన ప్రాప్తిలేదు, అంతే అనుకోవాలి? ఆప్యాయంగా తలనిమిరి ఆమె తలని గుండెల్లో యిముడ్చాడు జగన్.

రోజు కన్యకాపరమేశ్వరి పుట్టినరోజు. దేవీగుళ్ళో ఉదయం ఆరునుండి ఎనిమిదివరకూ భజన. ఎనిమిది నుండి పదివరకూ శ్లోకపఠన. పదినుండి పన్నెండువరకూ పూజా కార్యక్రమం. సాయంత్రం వూరేగింపు. అన్నీ పూర్తి చేసుకుని యింటికొచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది.

యింట్లోంచి కేకలు వినబడుతున్నాయి. ఏమిటో అనుకుంటూ లోన ప్రవేశించింది రత్న.

'దయచేయండి రత్నగారూ!' మీగురించే అనుకుంటున్నాం అన్నారు హౌస్ఓనర్ మూర్తిగారు. ఏమిటో అది? తెచ్చిన ప్రసాదం అందరికీ పంచుతూ అడిగింది.

'మేము మీతో వేగలేం. ఎక్కడైనా యిల్లు చూసుకోండి! చీకట్నే లేస్తారు. మీ శ్లోకాలు, పద్యాలలో మేలుకొలుపుతారు. తలుపు వేయమనైనా చెప్పకుండా కోవెలకెళతారు. ఎప్పుడొస్తారో తెలియదు. రాత్రుళ్లు తలుపుతీయటం మాకు కష్టంగా వుంది.

అంతేకాదు ఈరోజు మా యింట్లో పాతిక తులాల వెండి చెంబుపోయింది. రెండు వందల రూపాయలు. అసలే కరువురోజులు, వస్తువుపోవటం సులువు, కొనడం కష్టం. ఈ రోజు మీకు దేవాలయంలో కార్యక్రమం వుందని తెల్లారిలేచి వెళ్ళిపోయారు. మీవారు తలుపు వేయటం మానేసారు. ఎప్పుడొచ్చాడో ఎలావచ్చాడో? చావిట్లో చెంబుపట్టుకు పోయాడు.

'ఛాల్లెండి! మావల్లే నేమిటి? పోవల్సిందే పోయింది, అంతేకాని అయినా కష్టపడ్డ సొమ్మయితే నిలుస్తుంది. లేకపోతే పోతుంది!...

'ఛాల్లెండి! చెంబుపోయి మేమేడుస్తుంటే మెట్ట వేదాంతం మీరూను. కావాలంటే రోడ్డుమీద మీ వస్తువులు పారేసుకుని నిలుస్తాయో లేదో చూడండి! ఆదేం కుదరదు. ఈ నెలలో యిల్లు ఖాళీచేయండి, చెంబు పోయింది, ఆ నష్టపరిహారం చెల్లించకపోతే, వూరుకునేదిలేదు, యిల్లు ఖాళీచేసేవరకూ మీరు ఎక్కడికీ వెళ్ళటానికి వీల్లేదు' అంది మూర్తిగారి భార్య సీత.

వారి మాటలకు రత్న నిర్ఘాంతపోయి చిన్నమొహం చేసుకుంది. మొహం దించుకుని గది తలుపుతీసి లోనికెళ్లిపోయింది. భర్త జగన్ వచ్చాక చెప్పింది. ఖర్మ! ఏనాటి ఋణమో? అనుకుంటూ దేనికో దాచిన సొమ్ము మూర్తిగారికిచ్చి లెంపవేసుకున్నాడు జగన్.

ఆరాత్రి గాయపడిన మనసుతో 'భగవాన్! ఏమిటీ పరీక్ష! నీ భక్తులం కావటమే తప్పా? కష్టాలు తప్పవా స్వామీ! ఏమిటీ నీలాపనింద! దుఃఖిస్తూ నిద్రపోయింది.

అర్ధరాత్రి కల్లో కృష్ణుడు చిరునవ్వుతూ దర్శనమిచ్చాడు, రత్నా! ఛీ! ఏమిటిది పిచ్చిదానిలా! దుఃఖిస్తున్నావా? కష్టం నీ కొకటీ నా కొకటీ కాదు, వాళ్లు స్వార్ధపరులు నీమీద నిందతో యిల్లు ఖాళీచేయిద్దామని వున్నారు, విచారపడకు, తగిన శాస్తి జరుగుతుంది.

నీ భర్త నిన్నన్నాడని బాధపడకు, ఆయన చెప్పింది అక్షర సత్యం, మోక్షానికి దగ్గరమార్గం, నీవు మానవునికి ఎంత సేవ చేస్తే మాధవుడు నీకంత దగ్గరవుతాడు. నా కోసం, నాకరుణాకటాక్ష వీక్షణాల కోసం ఆయినవారికీ, కానివారికీ దూరం కానక్కర్లేదు, పనీపాటలు విడవక్కర్లేదు, అవన్నీ పూర్తయాకే నన్ను కొలిస్తే పలుకుతాను, 'భక్త తుకారాం' చరిత్ర చదువలేదా? ఒకప్రక్క సంసారం చేస్తూ, నా అభంగాలు రచిస్తూ, యెల్లరకూ పాడి వినిపిస్తూ తరించి నన్ను చేరాడు, పతిపాద సేవను మించినది లేదు, అంటూ అదృశ్యమయ్యాడు శ్రీ కృష్ణ పరమాత్మ,

ఆనాటినుండీ యింటిపనీ, భర్త సేవ చేశాకే ఖాళీ


*

శుభలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి

"పెద్దలు మారాలి" చిత్రంలో

జమున - కృష్ణ.

*



# "పైకేరావు"

రచన :
'ప్రవీణ్‌సుశ్రీ'

అరెరే! ఎందుకలా! నవ్వుతారు! సైలెన్స్ సైలెన్స్! అసలు నన్ను చూస్తుంటే మీకు నవ్వు వస్తోందా?...హు! హు!...మిమ్మల్ని చూస్తుంటే! నా కేడ్పువస్తోంది! ఎందుకంటారా? నన్నెరుగున్న వాళ్ళంతా! నా విషాధ గాధ విన్నవాళ్ళంతా! నన్నుజూచి భోరున ఏడ్చినవాళ్ళే! వాళ్ళేడ్చిన కన్నీళ్ళే కాలవలై కడకు నదులై భారతదేశం నలుమూలలా పారుతూ! మన దేశాన్ని సస్యశ్యామలంగా జేస్తున్నది! ఇందుకే మన దేశం ఇలా ఏడుస్తూంది.

ఇందుకే నే నేడుస్తున్నా! ... అరే! మళ్ళీ మీరు నవ్వుతారేం? ఇప్పుడిక్కడ మీరుతప్ప ఇంతవరకూ ఎక్కడా! ఎపుడూ! నన్ను జూచి నవ్విన వెధవెవ్వడూ లేడు!

అసలు నేనెవర్నీ! నాకథేమిటి అనేగా మీ అనుమానం చెప్తా! చెప్తా! నాపేరు పైడిపాటి కేశవరావంటారండీ! నాదొక పెద్ద చీమ తలకాయంత కథ! నేనో ఆఫీసులో అటెండరుగా పనిజేస్తున్నా! ఇక క్వాలిఫికేషనంటారా! ఇదొక దండయాత్రల కథ. అంటే డింకల కథ! ఫస్టుఫారంలో బెస్టుగా ఢింకీగొట్టి! సెకండు ఫారంలో రైటుగా రెండు ఢింకీల్‌గొట్టి! మూడవఫారంలో ముచ్చటగా మూడు ఢింకీల్‌గొట్టి! నాల్గవ ఫారంలో న్యాయంగా నాల్గు ఢింకీల్‌గొట్టి! ఐదవ ఫారంలో అచ్చంగా ఐదే డింకీల్‌గొట్టి! ఇక ఆరవఫారంలోకొచ్చి అలానే కూలబడ్డా నా S.S.L C, రిజిష్టరు బుక్ అంతా పూర్తిగా ముగించేశా. క్లాస్ బుక్ ముంచక పోయినా!. మరేందోగాని పాస్‌గాలా అపుడు ఏకాఏకిని H.M, గారి వద్దకు వెళ్ళి సార్! నేను మీ స్కూల్లో మొదట్నించీ లెక్కసరిగ్గా చదువుతున్నానుగదా! మరి ఆరవఫారం అంటే ఆరుడింకీల్ గొట్టాలి మరి రిజిష్టరులో కాగితాలేమో అయిపోయాయి. కాబట్టి నా యందు దయవుంచి ఎడిషనల్ పేపర్లు నాల్గంటే నాల్గు కుట్టివ్వండి సార్! అన్నా! ఈమాత్రం కన్సిడరేషన్ చూపించలేదాయన? ఆ మాత్రానికే! పిచ్చెక్కిన కోతిలా! ఇంగ్లీషులో కస్! బుస్ మన్నాడు. ఇక నాకు చెడ్డకోపం వచ్చింది. ఆయన మీదగాదు! ఈ వెధవ చదువుమీద. 'తూ' నా బొడ్డుబోల్! అని చదువుకి స్వస్తి చెప్పి! ఎలాగోలాగు వుద్యోగంలో దూరాను! మా ఆఫీసరు ఛ! ఛ! ఆఫీసరుగారు! ఛీ! ఛీ! కాగినవాళ్ళల్లా మాట్లాడుతున్నా నేమిటి?... ఆడే! మా ఆఫీసరుగారి అసలు పేరు 'శివంగి విశ్వనాధన్' ఐతే! వారు ఛ! ఛ! వారు సింపిల్‌గా! షార్టుకట్టులో 'సి. వి. యన్. ధన్' మని పేరు మార్చుసుకుని, రబ్బరు స్టాంపుల మీద చెక్కేసుకుని, గుద్దేస్తున్నాడు కాగితాల మీద! ఇక మా అడ్డగా పెరిగిన హెడ్‌గుమాస్తాగాడు! చ! గారు ఏందో వాడిపేరు! చ! వారి పేరు గుంటూరు బావి చాంతాడంత పొడవు గుర్తులేదు! ఆ! గుర్తొచ్చింది! 'శివవీర వరశింగన్' ఆయనేమో! 'యస్. వి. యస్. గన్' అని అలాగే! మిగతావాళ్ళు నాగ్!, రావ్! అని

---

సమయంలో పరమాత్మను పూజింపసాగింది, ఆమెలో కలిగిన మార్పుకి అంతా ఆశ్చర్యపోయారు.

ఎక్కడికీపోని చెంబుని పోయిందని, అబద్ధమాడి మంచి మనసుల నొప్పించి సొమ్ము పుచ్చుకున్నందుకు శాస్తి జరిగింది. మరుసాడు నిజంగానే అదే చెంబు పోయింది, దాంతో భార్యాభర్తలిద్దరూ తేలుకుట్టిన దొంగల్లా 'గప్ చిప్'న నోర్మూసుకు నుండిపోయారు.